www.eenadupratibha.net

# BOARD OF SECONDARY EDUCATION (AP)

## SUMMATIVE ASSESSMENT – II

## TENTH CLASS SOCIAL STUDIES MODEL PAPER

## PAPER - I (TELUGU VERSION)

| సమయం: 2 గం.45 ని. | పార్టు – A & B | గరిష్ఠ మార్కులు: 40 |
|---|---|---|
| సమయం: 2 గంటలు | పార్టు – A | గరిష్ఠ మార్కులు: 30 |

సూచన: ప్రశ్నపత్రం **(A & B)** చదువుకోవడానికి 15 నిమిషాలు, జవాబులు రాయడానికి 2.30 గంటలు కేటాయించారు.

### సెక్షన్ – I

సూచనలు: **i)** కింది నాలుగు ప్రశ్నలకు 1 – 2 వాక్యాల్లో సమాధానాలు రాయండి.

**ii)** అతి స్వల్ప సమాధాన ప్రశ్నలు.

**iii)** ప్రతి ప్రశ్నకు ఒక మార్కు. **4 × 1 = 4**

**1.** భారతదేశంలో జనగణన ప్రకారం పురుషుల కంటే స్త్రీల సంఖ్య తక్కువగానే ఉంటుంది. దీనికి రెండు కారణాలు రాయండి.

**2.** ప్రదేశం, పరిస్థితి అంశాలను నిర్వచించండి.

**3.** ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణ ప్రాంతాలకు ఎందుకు వలస వెళతారు?

**4.** హిమాలయాలు మానవుడికి ఎలాంటి ప్రయోజనాలు చేకూరుస్తున్నాయి?

### సెక్షన్ – II

సూచనలు: **i)** కింది అయిదు ప్రశ్నలకు 4 – 5 వాక్యాల్లో సమాధానాలు రాయండి.

**ii)** స్వల్ప సమాధాన ప్రశ్నలు.

**iii)** ప్రతి ప్రశ్నకు రెండు మార్కులు. **5 × 2 = 10**

**5.** అంతర్గత, అంతర్జాతీయ వలసల ప్రభావాల మధ్య పోలికలు, తేడాలను పేర్కొనండి.

కింది పటాన్ని పరిశీలించి 6వ ప్రశ్నకు జవాబు రాయండి.




www.eenadupratibha.net

6 a) పై పటం దేనికి సంబంధించింది?

b) సమశీతోష్ణ అని దేన్ని అంటారు?

**కింది పట్టికను చదివి 7వ ప్రశ్నకు సమాధానాలు రాయండి.**

| రంగం | వాటా (మొత్తంలో శాతం) | |
|---|---|---|
| | ఉపాధి | స్థూలజాతీయ ఉత్పత్తి |
| వ్యవస్థీకృత | 8 | 50 |
| అవ్యవస్థీకృత | 92 | 50 |
| మొత్తం | 100 | 100 |
| వ్యవస్థీకృత, అవ్యవస్థీకృత రంగాల పాత్ర | | |

**7.** a) పరిశ్రమలు, సేవల్లో ఉత్పత్తి పెరిగింది కానీ దానికి తగినట్లుగా ఉపాధి పెరగలేదు. ఎందుకు?

b) ప్రజలందరికీ ఉపాధి అవకాశాలు పెంచడానికి రెండు మార్గాలు సూచించండి.

**కింది పటాన్ని పరిశీలించి ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**




**8.** a) అధిక జనసాంద్రత ఉండే రెండు జిల్లాల పేర్లను రాయండి.

b) రాయలసీమ, కోస్తా జిల్లాలను వేర్వేరుగా రాయండి.

**9.** పశ్చిమాసియా దేశాలకు వెళ్లే కొందరు కార్మికులు ఎలాంటి ఇబ్బందులకు గురవుతున్నారో తెలపండి.

www.eenadupratibha.net

## సెక్షన్ – III

సూచనలు: **i)** కింది నాలుగు ప్రశ్నలకు 8 – 10 వాక్యాల్లో సమాధానాలు రాయండి.

**ii)** దీర్ఘ సమాధాన తరహా ప్రశ్నలు.

**iii)** ఈ ప్రశ్నలకు అంతర్గత వెసులుబాటు **(Internal Choice)** ఉంటుంది.

**iv)** ప్రతి ప్రశ్నకు ఒక మార్కు. **4 × 4 = 16**

**10.** ఒక దేశ జనాభాను ప్రధానంగా ఎన్ని వర్గాలుగా విభజిస్తారు? వాటిని వివరించండి.

(లేదా)

విమానాశ్రయ నగరం అంటే ఏమిటి? దాని నిర్మాణ స్వరూపం ఏమిటి?

**11.** 'వ్యవస్థీకృత రంగంలోని ఉద్యోగాలను అందరూ కోరుకుంటారు కానీ ఈ రంగంలోని ఉపాధి అవకాశాలు చాలా నిదానంగా పెరుగుతున్నాయి. ఫలితంగా, అధిక శాతం మందికి అవ్యవస్థీకృత రంగంలో ఉద్యోగాలు తప్పించి మరోదారి లేదు'.

ప్ర: అవ్యవస్థీకృత రంగం కంటే వ్యవస్థీకృత రంగం మెరుగైందని అనుకుంటున్నారా? మీ అభిప్రాయం తెలపండి.

(లేదా)

'నీళ్లు అనేవి ప్రవహించే ఉమ్మడి వనరు అని గుర్తించే చట్టాలు, నియమాలు అవసరం. తాగునీటికి మొదటిస్థానం ఇవ్వడంతో పాటు పొందడమనేది మానవ హక్కు. భూగర్భ జలాల వినియోగంపై పంచాయతీరాజ్ సంస్థలకు నియంత్రణ ఉండాలి'.

ప్ర: భూగర్భ జలాలు సక్రమ వినియోగానికి కేవలం ప్రభుత్వ చట్టాలు, నియంత్రణలు సరిపోతాయని మీరు భావిస్తున్నారా? ఎలాంటి చర్యలు చేపట్టాలని మీరు కోరుకుంటున్నారు?

**12.** ప్రస్తుతం పట్టణీకరణ వల్ల ఎదురవుతున్న సవాళ్లను పేర్కొని, నివారణ మార్గాలను సూచించండి.

(లేదా)

పశ్చిమ ఆసియా దేశాలకు వలస వెళ్లే కార్మికులకు ప్రభుత్వం ఏ విధంగా సహాయపడగలదని మీరు అనుకుంటున్నారు?

www.eenadupratibha.net

**13.** మీకు ఇచ్చిన భారతదేశ పటంలో కిందివాటిని గుర్తించండి.

**a)** 1. మహారాష్ట్ర ముఖ్యపట్టణం

2. రాజస్థాన్‌లోని పురాతన ముడత పర్వతాలు

3. నర్మదా నదికి పశ్చిమోత్తరాన ఉన్న పీఠభూమి

4. భారత్, శ్రీలంక మధ్యనున్న సింధు శాఖ




**a)** 1. మహారాష్ట్ర ముఖ్యపట్టణం – ముంబయి

2. రాజస్థాన్‌లోని పురాతన ముడత పర్వతాలు – ఆరావళి పర్వతాలు

3. నర్మదా నదికి పశ్చిమోత్తరాన ఉన్న పీఠభూమి – మాల్వా పీఠభూమి

4. భారత్, శ్రీలంక మధ్యనున్న సింధు శాఖ – మన్నారు సింధు శాఖ

(లేదా)

మీకు ఇచ్చిన భారతదేశ పటంలో కిందివాటిని గుర్తించండి.

**b)** 1. తూర్పున ఉన్న మహానగరం

2. మీరు చదువుతున్న పాఠశాల ఉన్న రాష్ట్రం

3. అయిదు ఉపనదులున్న ఉత్తరాది నది

4. గోదావరి, కృష్ణానదుల మధ్య ఉన్న సరస్సు




**b)** 1. తూర్పున ఉన్న మహానగరం – కోల్‌కతా

2. మీరు చదువుతున్న పాఠశాల ఉన్న రాష్ట్రం – ఆంధ్రప్రదేశ్

3. అయిదు ఉపనదులున్న ఉత్తరాది నది – సింధు నది

4. గోదావరి, కృష్ణానదుల మధ్య ఉన్న సరస్సు – కొల్లేరు సరస్సు

www.eenadupratibha.net

సమయం: 30 నిమిషాలు | పార్టు – B | మొత్తం మార్కులు: 10

## సెక్షన్ – IV

**సూచన:** సరైన జవాబులను ఎన్నుకుని వాటికి ఎదురుగా ఉన్న బ్రాకెట్‌లో **A, B, C, D** లలో ఒకదాన్ని రాయండి.

$20 \times \frac{1}{2} = 10$

**14.** భారతదేశ ప్రామాణిక కాలమాన రేఖ- ( )

A) 82°30' పశ్చిమ రేఖాంశం B) 82°30' ఉత్తర అక్షాంశం

C) 82°30' తూర్పు రేఖాంశం D) 82°30' దక్షిణ అక్షాంశం

**15.** పోలికకు 'సగటు' ఉపయోగకరంగా ఉన్నా దీన్ని వెల్లడి చేయదు- ( )

A) ప్రజల మధ్య అంతరాలను B) ఆదాయాలను

C) దేశాల మధ్య అంతరాలను D) ఏదీకాదు

**16.** గత 50 సంవత్సరాల్లో అభివృద్ధి చెందిన దేశాల్లో ఏ రంగం నుంచి ఏ రంగానికి ప్రాధాన్యం మారుతోంది? ( )

A) వ్యవసాయ రంగం నుంచి పారిశ్రామిక రంగానికి

B) పారిశ్రామిక రంగం నుంచి వ్యవసాయ రంగానికి

C) సేవల రంగం నుంచి పారిశ్రామిక రంగానికి

D) పారిశ్రామిక రంగం నుంచి సేవల రంగానికి

**17.** కిందివాటిలో సరైంది గుర్తించండి. ( )

1) భారతదేశంలో అత్యధిక వర్షపాతం నైరుతీ రుతుపవన కాలంలో సంభవిస్తుంది.

2) నైరుతీ రుతుపవన కాలంలో తమిళనాడులోని కోరమండల్ తీరంలో అధిక వర్షపాతం కురుస్తుంది.

A) 1, 2, సరైనవి B) 1 సరైంది C) 1, 2 సరైనవికావు D) 2 సరైంది

**18.** తుంగభద్ర నది జలాలు ఏ రాష్ట్రాలకు ప్రయోజనంగా ఉన్నాయి? ( )

A) కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ B) తెలంగాణ, ఆంధ్రప్రదేశ్

C) కర్ణాటక, తెలంగాణ D) కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్

**కింది గ్రాఫ్‌ను పరిశీలించి 19, 20, 21, 22 ప్రశ్నలకు బ్రాకెట్‌లో A, B, C, D లలో ఒకదాన్ని ఉంచండి.**




www.eenadupratibha.net

**19.** లింగ నిష్పత్తి అంటే .................. ( )

a) జనాభాలో ప్రతి వెయ్యి మంది పురుషులకు ఎంతమంది స్త్రీలు ఉన్నారో తెలియజేసేది

b) స్త్రీ, పురుషుల మధ్య సమానత్వం ఎంత ఉందో తెలుసుకోవడానికి ఉపయోగపడే సూచిక

A) a, b తప్పు B) a, b ఒప్పు C) a ఒప్పు D) b ఒప్పు

**20.** ఏ సంవత్సరంలో పురుషుల కంటే స్త్రీలు బాగా తక్కువగా ఉన్నారు? ( )

A) 1971 B) 2001 C) 1981 D) 1991

**21.** భారతదేశంలో పురుషుల కంటే ఎల్లప్పుడూ స్త్రీల సంఖ్య తక్కువగానే ఉంది. కారణమేంటి? ( )

A) స్త్రీల పట్ల ఉన్న వివక్ష

B) బాలికలకు విద్య, అభివృద్ధిలో సమాన అవకాశాలు లేవు

C) పోషకాహారం, శిశు సంరక్షణ, వైద్యం లాంటి వాటిలో స్త్రీలు వివక్షకు గురికావడం

D) పైవన్నీ

**22.** మహిళల పట్ల వివక్షను తగ్గించడానికి ఏం చేయాలి? ( )

A) మహిళలందరినీ అక్షరాస్యులను చేయాలి.

B) మహిళలందరికీ పని కల్పించాలి.

C) పురుషులతో సమానంగా వేతనాలు ఇప్పించాలి.

D) మహిళలందరికీ వైద్య సౌకర్యాలు కల్పించాలి.

**23.** ఏ వయసు లోపు వారిని పిల్లలంటారు? ( )

A) 17 B) 16 C) 15 D) 14

**24.** కిందివాటిలో సరైనదాన్ని గుర్తించి జతపరచండి. ( )

1. ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం ఎ) చెన్నై బి) దిల్లీ

2. రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం సి) కోల్‌కతా డి) హైదరాబాద్

A) 1-డి, 2-బి B) 1-ఎ, 2-డి C) 1-బి, 2-డి D) 1-సి, 2-డి

**25.** జనాభా పరంగా భారతదేశంలోని అతి పెద్ద నగరం- ( )

A) దిల్లీ B) ముంబయి C) కోల్‌కతా D) చెన్నై

**26.** 'జుగ్గి జోప్డి' అంటే ................ ( )

A) చట్టబద్ధమైన నివాసాలుగా గుర్తించని గుడిసెలు.

B) ముంబయిలోని మురికివాడలు

C) అనధీకృత కాలనీలు

D) ప్రణాళికా బద్ధ కాలనీలు

**27.** కింది ఏ పట్టణంపై ఆధిపత్యం కోసం బ్రిటిష్, ఫ్రెంచి దేశాలు 19వ శతాబ్దంలో నావికా యుద్ధానికి దిగాయి? ( )

A) కోల్‌కతా B) ముంబయి C) విశాఖపట్టణం D) కోచి

**28.** సువర్ణభూమి అంతర్జాతీయ విమానాశ్రయం ఏ దేశంలో ఉంది? ( )

A) భారతదేశం B) శ్రీలంక C) యూఏఈ D) థాయిలాండ్

www.eenadupratibha.net

**29.** 'కోపి' అంటే ................ ( )

A) చిన్న గుడిసె B) షెడ్డూ C) పెంకుటిల్లు D) దుకాణం

**30.** జాతీయ జనాభా గణన ప్రకారం భారతదేశంలో ప్రతి ................ వ్యక్తి వలస వచ్చినవారే. ( )

A) 5వ B) 4వ C) 3వ D) 2వ

**31.** 'చెరకు నరకడం' ఒక ................ వలస. ( )

A) కాలానుగుణ B) అంతర్జాతీయ C) అంతర్గత D) ఏదీకాదు

**32.** కార్మికులు ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి వలస వెళ్లడం వల్ల వారు ఎదుర్కొనే ప్రధాన సమస్య- ( )

A) మురికివాడల్లో నివసించడం

B) అనారోగ్యాలకు గురికావడం

C) చౌకధరల దుకాణాల సరకులు అందకపోవడం

D) అన్నీ

**33.** 1983 వలసల చట్టం దేని కోసం పని చేస్తుంది? ( )

A) వలసల నిలుపుదల కోసం

B) అంతర్గత వలసల కోసం

C) భారతీయులు విదేశాల్లో పని చేయడాన్ని పర్యవేక్షించడం కోసం

D) ఏదీకాదు

## పార్టు – B

### జవాబులు

14-C; 15-A; 16-D; 17-B; 18-A; 19-B; 20-D; 21-D; 22-A; 23-C; 24-C; 25-B; 26-A; 27-C; 28-D; 29-A; 30-B; 31-A; 32-D; 33-C.

**రచయిత: బొమ్మిడి నారాయణరావు**